మార్మోగిన 'ఓ లింగా' నామస్మరణ


జాతర సందర్భంగా దురాజ్‌పల్లి లింగమంతులస్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ


ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు


నాగులమ్మ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు


డోలు కొడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్, సంకినేని


లింగమంతులస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్‌రెడ్డి


గట్టుకు చేరుకున్న దేవరపెట్టె


జాతరలో కళాకారుల ప్రదర్శన


భేరీలతో గట్టుకు వెళ్తున్న కళాకారులు


ఆలయం వద్ద పానసారం పడుతున్న భక్తురాలు

పారిశుద్ధ్యంపై దృష్టి సారించరూ..

జాతరలో మురుగునీరు పలుచోట్ల నిలిచి పారిశుద్ధ్యం పేరుకుపోయింది. దీనికి తోడు జాతరలో జంతుబలి ఇచ్చిన సందర్భంలో రక్తం నేరుగా కిందికి పారేలా ఏర్పాట్లు చేసినప్పటికీ బలి చేసిన ప్రదేశంలో అపరిశుభ్ర వాతావరణమే కనిపించింది. అయితే, ఆ ప్రదేశంలో మున్సిపల్ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేదు. అధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

గుర్తింపు కార్డులు చూపించినా..

కలెక్టర్ జారీ చేసినా గుర్తింపు కార్డులతో జాతర కవరేజీకి వచ్చిన కొందరు విలేకరులను ప్రత్యేక పోలీసులు అడ్డుకున్నారు. అయితే, స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది కలుగజేసుకుని గుర్తింపు కార్డులు ఉన్న వారితో అత్యవసర పనుల మీద వెళ్తున్న వాహనాలను పంపించారు.

జాతరను సందర్శించిన వర్రె వెంకటేశ్వర్లు


స్వామి వారిని దర్శించుకుంటున్న వర్రె వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు

సూర్యాపేట : పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతరను ప్రముఖ వ్యాసకర్త, సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు సోమవారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.

జాతరను సందర్శించిన నాయకులు..

పెద్దగట్టును మండల, జిల్లా టీఆర్ఎస్ నాయకులు పలువురు సోమవారం సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు, యాదవ్, ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉద్యమ కెరటాలు పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భానుపురి : మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ దర్శకుడు పిడమర్తి రవి నిర్మాణంలో తెరకెక్కనున్న ఉద్యమ కెరటాలు సినిమా పోస్టర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో సినిమా నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌ను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, హీరో సందీప్, దర్శకుడు పిడమర్తి రవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, వట్టే గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

రహదారిపై భారీగా నిలిచిన వాహనాలు

సూర్యాపేట : జాతరలో రెండవ రోజు సోమవారం అధిక రద్దీ ఉండనుందని ముందుగానే తెలిసినా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టలేదని భక్తులు, వాహనదారులు వాపోయారు. జాతీయ రహదారిపై ఉదయం కొంత సమయం రెండు వైపులా వాహనాలకు అవకాశం ఇచ్చి వెంటనే వన్ వే ఏర్పాటు చేశారు.కానీ వన్ వేలో ఇరువైపులా వాహనాలు వెళ్లడానికి తగిన ఏర్పాట్లు చేయకపోవడంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమస్య జటిలంగా మారడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో 66 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితుబంధు పథకానికి నిధులు కేటాయించడం హర్షణీయమని బీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం 2023–24 సంవత్సరం బడ్జెట్‌లో దళితుబంధు పథకానికి రూ.17,700కోట్లు కేటాయించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఆయనతో పాటు బీఆర్ఎస్వీ నాయకులు తదితరులు ఉన్నారు.

రుణమాఫీకి నిధులు హర్షణీయం

నూతనకల్ : రాష్ట్ర బడ్జెట్‌లో రైతు రుణమాఫీకి ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీల్లో రుణమాఫీ ప్రధానమైందని అన్నారు. ఇప్పుడు ఆ హామీని అమలు చేయడం కోసం బడ్జెట్‌లో రూ. 6385కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు సంఘం నాయకులు వేల్పుల లింగయ్య, జటంగి వెంకన్న, సత్యనారాయణరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి సోలార్ ప్యానల్, లైట్లు బహూకరణ


సోలార్ ప్యానల్‌తో దాత కిశోర్

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి గ్రామానికి చెందిన దళితబంధు లబ్ధిదారుడు జిల్లా కిశోర్‌కుమార్ సోమవారం సోలార్ ప్యానల్, లైట్లను బహూకరించారు. విద్యుత్ లేని సమయంలో సోలార్ ప్యానల్ ద్వారా గర్భగుడిలో లైట్లు వెలగనున్నాయి. ఇప్పటి వరకు ఆలయంలో కరెంట్ లేని సమయంలో భక్తులు, అర్చకులు ఇబ్బంది పడేవారు. రూ.21వేల విలువ చేసే సోలార్ ప్యానల్‌ను దాత ఏర్పాటు చేయడంతో ఇబ్బంది తీరింది. ఈ సందర్భంగా దాత కిశోర్‌ను, డాక్టర్ కిరణ్‌లను జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్, చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య సన్మానించారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్

తిరుమలగిరి : గ్రామాల్లో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ కోరారు. సోమవారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై గత నెల 25 నుంచి ఈ నెల 5 వరకు సామాజిక తనిఖీలు నిర్వహించారు. అయితే మంగళవారం ఈ తనిఖీ వివరాలపై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ మాట్లాడారు. ఉపాధి హామీ పనుల కూలీలకు పని కల్పించి డబ్బులు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో జమ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మొక్కల పెంపకంలో జాప్యం జరుగకుండా వాటిని సంరక్షించాలన్నారు. వంద రోజులు పని పూర్తయిన కూలీలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, ఏపీడీ పెంటయ్య, విజిలెన్స్ అధికారి ప్రవీణ్, ఎంపీడీఓ ఉమేష్‌చారి, ఏపీఓ లక్ష్మి, ఎంపీఓ మారయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తనిఖీ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీతిరుపతమ్మగోపయ్య జాతర


ఊరేగింపుగా వెళ్తున్న ప్రభబండ్లు


పూజలు చేస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య జాతర మండలంలోని చీదెళ్ల గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ జాతరకు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గ్రామంలోని వీధుల గుండా ప్రభబండ్ల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాకారుల కోలాట ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. జాతర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్ పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, దేశగాని రాజీవ్‌గాంధీ, బిజిగ గోపి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాము ల జాతరలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, సలిగంటి వీరేంద్ర, మన్మథరెడ్డి, చెన్ను రమణారెడ్డి, వెన్న సైదిరెడ్డి, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, విలాసకవి వెంకటరాజు, రాపర్తి వెంకన్న, క్రాంతిరెడ్డి, రాంరెడ్డి, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖద్వార ప్రతిష్ఠ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న విశాలాక్షిసైత విశ్వేశ్వరస్వామి (శివాలయం) ఆలయానికి సంబంధించి ముఖద్వార ప్రతిష్ఠ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంగళహారతులతో వెళ్లి టెంకాయలు కొట్టి పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ కార్యక్రమాలు జరిపారు. ఆలయ పనుల పూర్తికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాతయాదగిరి, ఎంపీటీసీ రాచకొండ గీతాసురేష్, ఉప సర్పంచ్ కేసాని రామనర్సయ్య, గోసుల విజయ్, బొమ్మిడి రామ్మూర్తి, కోనేటి రంగయ్య, అంకిరెడ్డి ముత్తయ్య, వంగాల యల్లయ్య, బొడ్డు అయోధ్య, వెంకనర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా నీటిని అందించాలి


మాట్లాడుతున్న కొలిశెట్టి యాదగిరిరావు

అర్వపల్లి : ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాలను జిల్లాకు నిరంతరాయంగా విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అర్వపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజక వర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పూర్తిగా గోదావరి జలాలపై ఆధారపడి పంటలు సాగుచేస్తున్నారని, అయితే వారబంది పద్ధతిలో నీళ్లు ఇవ్వడం వల్ల చివరి భూములకు నీరు అందడం లేదని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కాలువల ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నెలలో ప్రజాసమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో చెరుకు యాకలక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

యోగానంద లక్ష్మీనర్సింహుడి కల్యాణం


ఎదుర్కోలు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


కల్యాణం నిర్వహిస్తున్న, అర్చకులు


మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత, కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

అర్వపల్లి : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి స్వామి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన ఈ కార్యక్రమం సోమవారం తెల్లవారుజాము వరకు జరిగింది. తొలుత స్వామి, అమ్మవార్లను పల్లకి, అశ్వవాహనాలపై ఉంచి ఊరేగింపుగా ఆలయం నుంచి వై జంక్షన్ వరకు తీసుకెళ్లి అక్కడ ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరిగి ఆలయానికి వచ్చాక కల్యాణోత్సవ కార్యక్రమం జరిపారు. కల్యాణోత్సవం తిలకించడానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవస్థానం చైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, మాజీ ఎంపీపీ మనీషా, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్, దేవస్థానం డైరెక్టర్లు కోటమర్తి మల్లయ్య, పులిచెర్ల ప్రభు, బొడ్డు భిక్షం, అర్చకులు విఖనసచార్యులు, రాంబాబు అయ్యంగార్, అనంద్‌దీక్షితులు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత పూజలు

మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత, కుమారుడు వేమన్‌రెడ్డి, తండ్రి, స్వాతంత్య్ర సమరయోధుడు గుంటకండ్ల రామచంద్రారెడ్డిలు సోమవారం అర్వపల్లిలోని యోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, ఆలయ ధర్మకర్త పులిచెర్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో పనిచేసి పార్టీని గెలిపించాలి

- డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్


మాట్లాడుతున్న చెవిటి వెంకన్నయాదవ్

తుంగతుర్తి : కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. సోమవారం నియోజవర్గ కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడే అభియాన్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు చేయి, చేయి కలిపి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని అన్నారు. నియోజకవర్గంలో అధికారపార్టీ ఆగడాలు మితిమీరి పోతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం కేసీఆర్ దళితులకు సీఎం పదవి, మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రుణమాఫీ, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లో అవినీతి పేరిగిపోయిందని తెలిపారు. దళితబంధు పథకంలో ఒక్కో లబ్ధిదారు నుంచి రూ.3లక్షలకు పైగా వసూలు చేశారని ఆరోపించారు. తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి, రుద్రమా చెరువును రిజర్వాయర్‌గా మార్చుతామని చెప్పి నేటికీ ఆ ఊసేలేదన్నారు. అధికార పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లను, కార్యకర్తలను అనేక రకాలుగా వేదిస్తున్నారని, గులాబీ కండువా కప్పుకుంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని ఆశ పెడుతూ బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందిందని, అధికార పార్టీ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటగా తుంగతుర్తిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాథ్ సే హాథ్ జోడే యాత్ర కన్వీనర్ గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి రవి, నాగరిగారి ప్రీతం, ఇటికాల చిరంజీవి, పాలకుర్తి రాజయ్య, అంబేద్కర్, దొంగరి గోవర్ధన్, రేతినేని శ్రీనివాస్, అవిలమల్లు, కొండ రాజు, కొమ్ము జోహర్, రమేష్, తొడుసు లింగయ్య, సత్తమ్మ, ఆయా మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రకు సహకరించాలి

మద్దిరాల : దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కొనసాగింపునకు గానూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సోమవారం చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రకు ప్రజలు సహకరించాలని యుజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మామునూరి ఉపేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం, రాష్ట్రాల నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ చేసి న త్యాగాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలను ఈ యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు పాక అమృతమల్లు, రేసు లింగయ్య, శ్యామ్, సాయి, గొండ్యాల రమేష్, ముక్కాల నాగరా జు, ఎల్లేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

నాగారం: నాగారం బంగ్లా శివారులోని విజయ్‌నగర్ కాలనీ వద్ద సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి పక్కన గత నెల 19న గుర్తుతెలియని వ్యక్తి స్పృహతప్పి పడిపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు అతడు చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, 6 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు, పై దవడ పన్ను ఊడిపోయి ఉందని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 8332902954, 9985465451 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఏఎస్‌ఐ వెంకట్రాములు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

అర్వపల్లి : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 11న సీపీఐ(ఎంఎల్)క్రాంతి, సీపీఐ(ఎంఎల్)రామచంద్రన్ పార్టీల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సు కరపత్రాలను అర్వపల్లిలో సోమవారం సీపీఐ(ఎంఎల్)రామచంద్రన్ అధికార ప్రతినిధి బుద్ధా సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామ్రాజ్యవాదం, కార్పొరేటీకరణ, ప్రపంచీకరణ, కాషాయికరణలకు వ్యతిరేకంగా సదస్సు జరుగుతందని చెప్పారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణి, వనిత, తదితరులు పాల్గొన్నారు.

గాయకుడు శ్రీకాంత్‌కు సన్మానం


శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న సభ్యులు

తిరుమలగిరి : తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమంలో పని చేసిన కళాకారులను హన్మకొండలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా సన్మానించారు. తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్‌ను నంది అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయకురాలు విమలక్క, కిషోర్, దరువు అంజన్న, మద్దెల సందీప్, రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న, టి.రాజు, శ్రీధర్, సురేందర్, నాగలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

లింగానాయక్ మృతి తీరనిలోటు

నూతనకల్ : మండల పరిధిలోని సోమ్లాతండా ఆవాసం జాల్‌తండాకు చెందిన గుగులోతు లింగానాయక్ మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటని రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అన్నారు. సోమవారం తండాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుగులోతు నర్సింగ్ నాయక్, ఎంపీటీసీ లావుడ్యా సజ్జనాయక్, పన్నాల రమామల్లారెడ్డి, జిలకర చంద్రమౌళి, దామోదర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.